క్లుప్తంగా

ఓటు హక్కును బాధ్యతగా గుర్తించాలి

కందుకూరు: ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజ్యాంగం మనకు ఇచ్చిన ఓటు హక్కును బాధ్యతగా గుర్తించాలని తెలంగాణ వినియోగదారుల ఫోరం మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి తాళ్ల అంజయ్య అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల కోసం ప్రభుత్వం ఇచ్చిన సెలవు దినాన్ని పవిత్ర దినంగా భావించాలన్నారు. పవిత్రమైన ఓటును ప్రలోభాలకు గురై అమ్ముకోవద్దని సూచించారు. స్వచ్ఛందంగా వెళ్లి ఓటు వేయడం ప్రజల చైతన్యానికి నిదర్శనమన్నారు. దొంగ ఓట్లు వేసే వారి పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

ఇంటింటికి ఓటరు స్లిప్పుల పంపిణీ



గాయత్రినగర్‌లో ఓటరు స్లిప్పులను అందజేస్తున్న కసిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి

మీర్‌పేట: కార్పొరేషన్ 18వ డివిజన్‌లోని కాలనీలలో జిల్లా మజ్దూర్ మోర్చా అధ్యక్షుడు కసిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం మాట్లాడుతూ దేశ రక్షణ, అభివృద్ధికై కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఇర్షాద్



నియామక పత్రం అందజేస్తున్న కేఎల్‌ఆర్

మహేశ్వరం: కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మహేశ్వరం గ్రామానికి చెందిన మహ్మద్ ఇర్షాద్ నియమితులయ్యారు. శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహ్మద్ ఇర్షాద్ మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి పార్టీ పనిచేస్తుందన్నారు. ముస్లింలకు కాంగ్రెస్ హయాంలో రిజర్వేషన్లు కల్పించారన్నారు. మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి గౌరవిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కోరారు.

'ఉపాధి'లో అవకతవకలపై జరిమానా

యాచారం: ఉపాధి పనుల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారికి ఉన్నతాధికారులు భారీ జరిమానా విధించారు. యాచారం మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాల్లో శుక్రవారం రాత్రి 11 గంటల వరకు 24 గ్రామాలకు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. 2023–24 ఏడాది కాలానికి గాను రూ.4.48 కోట్ల నిధులకు, 843 పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం వివరాలు వెల్లడించారు. ఈ విషయంలో వెలుగులోకి వచ్చిన అక్రమాలు, అవకతవకలకు బాధ్యులైన వారికి ఉన్నతాధికారులు రూ. 2,84,196 జరిమానా విధించారు. ఫీల్డ్‌అసిస్టెంట్లకు రూ. 4,921, పంచాయతీ కార్యదర్శులకు రూ. 17,277, సాంకేతిక సహాయకులకు రూ. 43,109, ఏపీఓ లింగయ్యకు రూ. 6,071, అటవీశాఖకు రూ. 2,04,258, పంచాయతీ రాజ్ ఏఈకి రూ.8,560 జరిమానా విధించినట్లు యాచారం ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి తెలిపారు.

ఓటు అమ్ముకోవద్దు

ధర్మసమాజ్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాఘవేందర్

షాబాద్: తమ ఓటును మద్యానికి, డబ్బులకు అమ్ముకోవద్దని, సేవచేసే నాయకులకు ఓటు వేయాలని ధర్మసమాజ్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాఘవేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కక్కులూర్ గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చెప్పుల గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఓటుతోనే అక్రమార్కులకు సమాధానం చెప్పాలన్నారు. తమ పార్టీ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ యాదయ్య, నాయకులు మల్లేశ్, కృష్ణ, లింగం, నర్సింహులు, నరేశ్, బాలు, చందు, నాని, నవీన్, శివ, శ్రీశైలం, ప్రవీణ్, రాజేశ్, తదితరులు ఉన్నారు.

కనుల పండువగా బ్రహ్మోత్సవాలు



అష్టలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వేద బ్రాహ్మణులు



వైభవంగా ఎదురుకోలు ఉత్సవం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ వాసవీ కాలనీలోని అష్టలక్ష్మి ఆలయం 28వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 3వ రోజు శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారాతోరణ పూజ, ధ్వజ కుంభారాధన హోమం, ఆరాధన, మూల మంత్ర హోమం, ఉత్సవమూర్తులకు తిరుమంజనం, యాగశాలలో పూర్ణాహుతి నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోలాహలం మధ్య హంస వాహన సేవ నిర్వహించారు .ఈ సందర్భంగా కొంతమంది బ్రాహ్మణులు స్వామివారి వైపు, కొంత మంది అమ్మవారి వైపు ఉండి వారి గుణగణాలు, గొప్పతనాన్ని కీర్తిస్తూ ఎదురుకోలు ఉత్సవాన్ని వైభవంగా జరిపించారు. అనంతరం భక్తుల కోలాహలం మధ్య అశ్వవాహన సేవ ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ సోమ సురేష్, ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి అంజయ్య, వైస్ చైర్మన్ నాగమల్ల శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆలయంలో శ్రీలక్ష్మీ నారాయణ కల్యాణం

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో ఆదివారం శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి మహోత్సవం, పూర్ణాహుతి, శ్రీలక్ష్మీ నారాయణ కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు



సరూర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ డివిజన్ బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు ఆకుల అరవింద్‌కుమార్ శనివారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భగత్‌సింగ్‌నగర్ నుంచి అంబేడ్కర్‌నగర్, కొత్తపేట చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసిందని, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక మోసపూరిత హామీలు ఇచ్చి తరువాత తుంగలో తొక్కిందన్నారు. బలహీన వర్గానికి చెందిన బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అంకిరెడ్డి, అశోక్, కొండల్‌రెడ్డి, రాజు, అరవింద్, సుశీలరెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'కాసానిని గెలిపించండి'



ఇంటింటి ప్రచారంలో అర్జున్

పహాడీషరీఫ్: చేవెళ్ల గడ్డపై బడుగు, బలహీన వర్గాలకు చెందిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ జల్‌పల్లి మున్సిపాలిటీ సీనియర్ నాయకుడు యంజాల అర్జున్ పేర్కొన్నారు. శనివారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి జల్‌పల్లి, శ్రీరాం కాలనీలలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



కందుకూరు: ఆకులమైలారంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

రంజిత్‌రెడ్డిని గెలిపించండి

- మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్, జెడ్పీటీసీ జంగారెడ్డి
- ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

కందుకూరు: హస్తం గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్, జెడ్పీటీసీ జంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కందుకూరులో రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, నాయకులు సరికొండ మల్లేశ్, కుమార్, సురసాని వీరారెడ్డి, సరికొండల పాండు, ప్రశాంత్‌కుమార్, జగదీశ్, రాజశేఖర్‌రెడ్డి, జగన్, సుధాకర్‌రెడ్డి, కృష్ణ, రాంరెడ్డి, వెంకటేశ్‌గౌడ్, నవీన్ కుమార్, ప్రతాప్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహా, విష్ణు, కృష్ణ, శ్రీశైలం, అనిల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

నాలుగు గ్రామాల్లో..

కొత్తగూడెం, పెరుగుగూడ, జైత్వారం, బాచుపల్లి గ్రామాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి బొక్క భూపాల్‌రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు ఎస్.కృష్ణనాయక్ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ర్యాలీలు చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, శేఖర్‌గౌడ్, శంకర్‌గౌడ్, దామోదర్‌రెడ్డి, ఎండీ ఖాదీర్, భోజిరెడ్డి, కృష్ణ, దేవేందర్‌రెడ్డి, శంకరయ్యయాదవ్, కృష్ణ, ఆరోగ్యరెడ్డి, రాజశేఖర్, వెంకటేశ్, యుగేంధర్‌రెడ్డి, బాలమల్లేశ్, నవీన్‌గౌడ్, హరీశ్‌గౌడ్, జహంగీర్, బాల్‌రాజ్‌యాదవ్, శ్రీనివాస్, సుధాకర్, మహేందర్‌ముదిరాజ్, జైపాల్‌రెడ్డి, సత్తిరెడ్డి, ఒర్సు శంకర్, తిరుపతిరెడ్డి, బాల్‌రెడ్డి, అంజయ్య, మానస, జంగమ్మ పాల్గొన్నారు. ఆకులమైలారం గ్రామంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సురేందర్, మాజీ సర్పంచ్ రాజు, మాజీ ఉపసర్పంచ్ రాంరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అమరేందర్‌రెడ్డి, వెంకట్‌చారి, సురేశ్, జంగయ్య, బాబు, ప్రవీణ్, చంద్రయ్య, యాదయ్య, పాండు, రమేశ్, ప్రభు, శ్రీకాంత్, అశోక్ పాల్గొన్నారు.

నేటి నుంచి 'సాయి' వార్షికోత్సవ పూజలు

వనస్థలిపురం: వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లోని శ్రీషిరిడీ సాయిబాబా సంస్థాన్ 25వ వార్షికోత్సవం (దత్తసాయి సహిత పంచాయతన రుద్రయాగం)ను ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తామని పాలక కమిటీ ప్రతినిధులు తెలిపారు. 12న గణపతి పూజ, అంకురార్పణం, 13న గోపూజ, యాగశాల ప్రవేశం, మంటపారాధన, అగ్ని ప్రతిష్ఠాపన, 14న చండీ రుద్రహోమం, ఆవాహిత హోమం, సాయంత్రం సాయినాథుని ఊరేగింపు ఉంటుందన్నారు. అలాగే, 15న మూల విరాట్‌కు క్షీరాభిషేకం, మంగళస్నానం, విశేష అలంకరణ, సామూహిక సాయి సత్య వ్రతాలు, 16న సకల బేతాళ హోమం, సాయిదత్త హోమం, లక్ష్మీనారాయణ సహిత శివపార్వతుల కల్యాణం, అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహిస్తామని కమిటీ ప్రతినిధులు అన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్:సరూర్‌నగర్, వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో...) టమోటా లోకల్ 19, వంకాయ 23, బెండ 35, పచ్చిమిర్చి 50, కాకర 35, బీర 50, క్యాలీఫ్లవర్18, క్యాబేజీ 18, క్యారెట్ 40, దొండ 32, ఆలు 31, ఉల్లి 20, గోకర 29, దోస 18, సొర 09, పొట్ల 15, అరటి 9, చిక్కుడు 55, అర్వి 40, మునగ 28.



ఇండియా కూటమి అధికారంలోకి రాబోతోంది

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్

మహేశ్వరం: బీజేపీ, బీఆర్‌ఎస్‌లను చిత్తుగా ఓడించి కాంగ్రెస్‌ను బలపర్చాలని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని తుక్కుగూడలోని కేఎల్లార్ నివాసంలో కాంగ్రెస్, తెలంగాణ జన సమితి, సీపీఐ నాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీకి ఓటు వేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేస్తారన్నారు. బీజేపీ మత విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకునే కుట్రలు చేస్తుందన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఇండియా కూటమిని గెలిపించాలన్నారు. దేశంలో ఇండియా కూటమి మెజార్టీ స్థానాలు కై వసం చేసుకొని రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారన్నారు. తెలంగాణ జనసమితి, సీపీఐ నాయకులు కాంగ్రెస్‌కు మద్దతు పలకడం స్వాగతించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గౌరి సతీశ్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జి నిజాముద్దీన్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్, సీపీఐ జిల్లా నాయకుడు దత్తు నాయక్ పలువురు పాల్గొన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

కల్వకుర్తి ఆర్డీఓ శ్రీను



మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీను

ఆమనగల్లు: 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కల్వకుర్తి ఆర్డీఓ, ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీను తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఆమనగల్లు, కడ్తల మండలాల పరిధిలో శనివారం ఆయన పర్యటించి పలు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ కల్వకుర్తి అసెంబ్లీ నియోజక వర్గంలో మొత్తం 2,44,405 మంది ఓటర్లు ఉన్నారన్నారు. కల్వకుర్తి నియోజక వర్గంలో గతంలో 262 పోలింగ్‌కేంద్రాలు ఉండగా, కొత్తగా మైసిగండి, గడ్డమీది తండా, కంటోనిపల్లి, ఉప్పలగట్టు తండా, కేస్లీతండా, గౌరారం, శంకరకొండ తండా, గోవిందాయిపల్లి తండా, పెద్దవేములోని బావితండాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. కల్వకుర్తి పరిధిలో 66 సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలను గుర్తించినట్లు, దానికోసం పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను కోరారన్నారు. ప్రతీ ఓటరు ఓటు వినియోగించుకోవాలని ఆర్డీఓ శ్రీను కోరారు.

తలకొండపల్లి: ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని ఎస్‌ఐ శ్రీకాంత్ అన్నారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 14వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో, పట్టణ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సమావేశాలు, సభలు, ర్యాలీలు, నిర్వహించడం నిషిద్ధమన్నారు. జనం గుంపులు, గుంపులుగా ఉండరాదని, ఐదుగురి కంటే ఎక్కువ సమూహంగా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

పోలింగ్ సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు

షాద్‌నగర్: లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ సామగ్రిని పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలోని మినీస్టేడియంలో ఆదివారం ఉదయం నుంచి పోలింగ్ సిబ్బందికి అధికారులు సామగ్రి పంపిణీ చేయనున్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా టెంట్లు వేసి, టేబుళ్లను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో మొత్తం 2,38,478 మంది ఓటర్లు ఉండగా మొత్తం 263 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. సుమారు 1200 మంది పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. స్ట్రాంగ్‌రూంను ఆదివారం ఉదయం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో తెరిచి ఈవీయంలను పోలింగ్ సిబ్బందికి అప్పగించనున్నారు. పోలింగ్ సిబ్బంది గ్రామాలకు వెళ్లేందుకుగాను ఎన్నికల సంఘం వారు ప్రత్యేకంగా బస్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో పోలింగ్ సిబ్బందితో పాటుగా, స్పెషల్ ఫోర్స్‌ను నియమించారు. పోలీసులు గ్రామాలకు వెళ్లేందుకు ప్రత్యేక వాహనాలను అధికారులు సిద్ధం చేశారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో మినీ స్టేడియంలో ప్రత్యేక వాటర్ ప్రూఫ్ టెంటును అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

బీజేపీదే అధికారం

షాద్‌నగర్: ముచ్చటగా మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేశ్‌గుప్తా అన్నారు. మండల పరిధిలోని ఎలికట్ట, మహల్ ఎలికట్ట గ్రామాల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ప్రత్యేక పథకాలను రూపొందించి అమలు చేస్తుందన్నారు. దేశం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలంటే బీజేపీతోనే సాధ్యమని పేర్కొన్నారు. ప్రజలందరూ బీజేపీకి అండగా నిలిచి మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వెంకన్న, వెంకటేశ్, మదన్, శివకుమార్, రాము, శ్రీకాంత్, ప్రసాద్, పిట్టల జంగయ్య, శ్రీకాంత్, రాజు, అంబటి అంజయ్య, మణికంఠ, శ్రీనాథ్, నందు, భువనేశ్, శ్రీనాథ్, అరవింద్, మధు తదితరులు పాల్గొన్నారు.

కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయం



దెబ్బడగూడలో ప్రచారం నిర్వహిస్తున్న దేవేందర్‌రెడ్డి, తదితరులు

బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి

కందుకూరు: చేవెళ్లలో బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయమని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని దెబ్బడగూడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరోసారి మోదీ ప్రభుత్వం దేశంలో అధికారంలోకి వచ్చేలా అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్‌రెడ్డి, జంగారెడ్డి, సుధాకర్‌రెడ్డి, చెన్నారెడ్డి, శ్రీరాములు, అశోక్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రామస్వామి, శ్రీనివాస్, జైపాల్‌నాయక్, భిక్షపతి, శ్రీశైలం, ప్రభాకర్, రామకృష్ణ, అరవింద్, గణేశ్ పాల్గొన్నారు. మాదాపూర్‌లో ఎంపీపీ మంద జ్యోతిపాండు ఆధ్వర్యంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీకే ఓటు వేయాలని కోరారు.



మామిడిపల్లిలో..

పహాడీషరీఫ్: అసాధ్యాలను సుసాధ్యం చేసిన మోదీనే మూడోసారి ప్రధాన మంత్రిగా గెలిపించాలని బీజేపీ సీనియర్ నాయకుడు పెరమోని నరేశ్‌యాదవ్ అన్నారు. చేవెళ్ల ఎంపీగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం ఆయన మామిడిపల్లిలో పార్టీ శ్రేణులతో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్‌గౌడ్, రంగనాథ్, పద్మారావు, నర్సింహాగౌడ్, మహ్మద్ నయీం, జగదీశ్, కృష్ణ, శ్రీశైలం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి

తుక్కుగూడ: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమలం గుర్తుకు ఓటు వేసి ఎంపీగా కొండా విశేశ్వర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో 65 పోలింగ్ స్టేషన్లు

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ గౌతమ్‌కుమార్

మొయినాబాద్: లోక్‌సభ ఎన్నికలకు మండలంలో 65 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. పోలింగ్ స్టేషన్లలో అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్‌చైర్‌లు ఏర్పాటు చేశారు. వారిని సులువుగా పోలింగ్ కేంద్రాల్లోకి తీసుకెళ్లేందుకు ర్యాంపులు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బాత్‌రూంలు, కరెంటు ఉండేలా ఏర్పాట్లు చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం తహసీల్దార్ గౌతమ్‌కుమార్ పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మొత్తం 61,048 మంది ఓటర్లు ఉండగా ఇందులో 30,799 మంది పురుష ఓటర్లు, 30,247 మంది మహిళా ఓటర్లు, ఇద్దరు థాడ్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. వీరంతా సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

రెండు సమస్యాత్మక గ్రామాలు..

మండలంలో రెండు గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. శ్రీరాంనగర్, హిమాయత్‌నగర్ గ్రామాల్లో ప్రత్యేక బలగాలను మోహరిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సుమారు 120 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తామన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

పీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

షాబాద్: ప్రతిపక్షాల మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని నాగర్‌గూడ చౌరస్తా నుంచి షాబాద్, సర్దార్‌నగర్, హైతాబాద్, చందవెల్లి మీదుగా నాగర్‌గూడ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, చెన్నయ్య, నర్సింహులు, మల్లేశ్, అశ్విని, రవీందర్, వెంకట్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి తదితరులు ఉన్నారు.